# ఇది సమయం కాదు

కొలకలూరి



[illegible]

పిల్లలు ఏవూరు అయినా తీసుకుపోయి చూపించమంటారు. గుంటూరు సీమా లంటే మధుకు ఎంత ఆశో, అంత నిరాశకూడా వుంది.

ఒక వెలయినా వుంటావు గదరా అని అడిగితే వీలుండదని పదిరోజు లుంటానని మధు చెప్పాడు.

కోడల్ని పిల్లల్ని తీసుకు రాలేదేమని అడిగితే, వాళ్ళ ఆరు నెలల క్రితమే వచ్చిపోవటం, ఆమె నిండు నెలలతో వుండటం చెప్పి, ఒంటరిగా అవస్థ పడుతుంది. వీలయినంత త్వరగా వెళ్ళి పోవాలంటూ ఏకరువు పెట్టాడు మధు.

వాసు, రాజు, మూర్తి ఇంకా ఎందరో స్నేహితులు. పూర్వం ప్రతి సాయంకాలం అందరూ ఎక్కడో ఒకచోట కలుసుకొని సరదాగా తిరిగేవాళ్ళు. ఇప్పుడూ వాళ్ళంతా గుంటూరులోనే వున్నారు. అయితే మునుపటిలాగా వాళ్ళకు సాయంకాలం తీరుబడిగా తిరగటానికి అవకాశం లేదు.

అందరూ పెళ్ళిళ్ళు చేసుకొన్నారు. కాపురాలు ఏర్పడ్డాయి. కుటుంబ పరిస్థితులు, అవకాశాలు, గొడవలు వాళ్ళను కదలనివ్వటం లేదు. యువకులుగా వున్నప్పుడు చేతినిండా స్వేచ్ఛ, కాళ్ళనిండా ఓపిక. సాయంకాలం అంతా ఖాళీ!

ఇప్పుడు బరువు బాధ్యతల మధ్య, తమ సంసారాలు తాము దిద్దుకొనే గృహస్థులు వాళ్ళు. రెండు రోజుల్లోనే హృదయంలో మైత్రీభావం చెక్కు చెదరకుండ వున్నా, సరదాగా కాలక్షేపానికి వాళ్ళు సుముఖంగా లేరనీ, మునుపటి జీవితం మిత్రులతో, రోడ్డుమీద, సినిమా హాళ్ళలో, కాఫీ హోటళ్ళలో గడపే దశ తొలగిపోయిందని తెలిసి బాధ పడ్డాడు మధు.

కాలేజీకి పోతే విద్యార్థుల్లో తెలిసిన వాళ్ళు ఒకళ్ళూ లేరు. అంతా కొత్త వాళ్ళు. ఆ రోజుల్లో చదువుకొన్న అందరూ, దాదాపు చాలామంది జీవితాలలో ప్రవేశించారు. ఇప్పుడు విద్యార్థులకు తనెవరో ఏమీ తెలియదు.

స్టాఫ్ రూంలో రాజా వున్నాడు. వాణ్ణి పలకరిస్తుంటే ఓ యువకుడు 'నమస్కారం సార్' అంటూ వచ్చాడు. అతన్ని చూచిన గుర్తు లేదు.

'నేను మీ స్టూడెంట్‌ను సార్ ఎనిమిదేళ్ళ క్రితం ఇక్కడే పి. యు. సి చదివాను'

మధుకు గుర్తురాలేదు. అయినా,

'ఇప్పుడేం చేస్తున్నావు మరి'

'రెండేళ్ళ క్రితం ఇక్కడే లెక్చరరుగా చేరాను సార్.'

మధుకు ఎంతో సంతోషమయింది. కులాసాగా వాళ్ళ క్లాసు కబుర్లు చెప్పుకొన్నాక అతను వెళ్ళిపోయాడు.

స్టాఫ్‌రూంలోంచి బైటికి చూస్తుంటే ఎంతో తృప్తి కలిగింది. ఎనిమిదేళ్ళ క్రితం రెండు సంవత్సరాలు తను ఆ కాలేజీలో లెక్చరరుగా పనిచేశాడు. అప్పుడు నాటిన చెట్లు ఇప్పుడు పెరిగి పెద్దయింది. రాత్రి కురిసిన మంచుబిందువులు ఆకుల మీద నిలిచి అలాగే వున్నాయి. వాటి మీద పడి సూర్యకిరణాలు మెరుస్తున్నాయి.

'ఆమె తెలుసురా నీకు'

రాజా అడిగాడు.

'ఎవరామె!'

'అటుచూడు'

చూస్తూ వుండగానే వృద్ధురాలు ఒకామె లోపలికి పోయింది. సరిగ్గా చూడలేదు.

'ఎవరామె?' మధు ప్రశ్నించాడు.

'లిల్లీ టీచర్ రా'

'ఆమె ఇప్పుడేం చేస్తుంది.

'లెక్చరరు!'

'నిజమే!'

'ఆఁ! ప్రయివేటుగా ఎం. ఏ. పరీక్ష కట్టింది. పాసయి ఇక్కడ చేరింది.'

మధుకు ఎందుకో ఎక్కడలేని సంతోషం కలిగింది. ఆమె హైస్కూలు టీచరు. మధు ఆమె దగ్గర చదువుకొన్నాడు.

'ఆమెను పలకరిస్తానురా'

'పద!'

ఇద్దరూ లేడీ స్టాఫ్ మెంబర్సు రూంకు పోయారు.

'నమస్కారం టీచర్'

'ఎవరు నాయనా!'

'నేనండీ!' మధు పరిచయం చేసుకొన్నాడు.

'నిన్నను నాయనా విన్నాను, కలకత్తాలో కదూ ఉద్యోగం, బాగుందా' భార్యా పిల్లలు ఆరోగ్యంగా వున్నారా కుశల ప్రశ్నలు వేగుతూ వున్నాయి.

మధు ప్రక్కనున్న మాలతిని చూచి క్షణం నివ్వెరపోయాడు. మళ్ళీ తేరుకొన్నాడు.

'బాగున్నారండీ!'

ఆమె పలకలేదు.

లిల్లీ టీచర్ మాలతికి అట్లే 'మిమ్మల్నే' అంది.

'ఆఁ! ఏమిటి! బాగున్నాను'

ముఖం వాల్చుకొనే జవాబు చెప్పింది.

మధు టీచర్‌తో 'మీ పెద్దబ్బాయి ఏం చేస్తున్నాడండీ.'

'వాడా నాయనా, హైద్రాబాదులో ఉద్యోగం. వాడికొక కొడుకు. కోడలు అంతమంచిదికాదు నాయనా. మనమరాలు కావాలంటే మనుమణ్ణే కంది. లలిత తెలియదూ! పెద్దమ్మాయి, మాచెర్లలో వుంది. మొన్నే పెళ్ళయింది. అతను నాగార్జునసాగర్‌లో ఇంజనీరు. హాయిగా వున్నారు. మొన్న సెలవుల్లో వెళ్ళి వచ్చాను. మీ అత్తగారిది ఏవూరు అన్నావు?

'శ్రీ మవరం!'

'ఆఁ! ఎవరో చెప్పారు. మాలతి అనుకొంటాను. ఏమమ్మా నువ్వేనా?'

'అవునండీ!'

మధు మాలతితో 'మీరు అమ్మాయి అబ్బాయికదండీ!'

'అవును!'

'బాగున్నారా?'

ఆఁ!'

'ఆయనకు రాజమండ్రిలో కదూ ఉద్యోగం.'

'అవును. ఇప్పుడిక్కడే వున్నాడు.'

రాజా మౌనంగా కూర్చున్నాడు.

మధు టీచర్‌తో 'ఆయన రిటైరు అయ్యారుకదండీ!'

'అవున్నాయనా! రెండేళ్ళయింది. కొంచెం చూపు తగ్గింది. అయితే ఏం సినిమాలు చూడటం మాత్రం మానలేదు.'

'టీచర్‌తో మాట్లాడుతున్నంతసేపు

ముఖంలోకి చూస్తున్న మాలతి, రాజా నవ్వుటతో మధు ముఖం ఎత్తేసరికి తల వాల్చేసుకొంది.

'టీచర్‌గారికి మాష్టారిమీద ఇంకా కోపమేరా.'

'చూడు నాయనా రాజా ఎలా మాట్లాడుతాడో, ఆయన్ను సినిమా చూడవద్దని అన్నానా, ఈ సినిమాలు చూచి చూచి కళ్ళుపోగొట్టుకొన్నా నన్నాను. అదిసరే నాయనా పసిపిల్ల లయినా వారానికి రెండుసార్లు సినిమాకు పోతారా! ఈయనమాత్రం కచ్చితంగా రెండుసార్లు పోవలసిందే! అన్నం తినటం ఎంతమామూలో, అత్యవసరమో ఆయనకు సినిమా అంత!'

రాజా మళ్ళీ నవ్వాడు.

మాలతిమాత్రం తలఎత్తలేదు.

మధు 'వస్తామండి' అంటే 'ఇంటికి రా నాయనా ఆయన సంతోషిస్తారు. నీ సంగతి ఎప్పుడూ తలుచుకొంటూ వుంటారు. రాజా, మధును తీసురా!'

'అలాగేనండి.'

వాళ్ళిద్దరూ వచ్చేస్తుంటే టీచర్ చాలా తృప్తిగా కనిపించింది. మాలతి కళ్ళుమాత్రం తడిగావటం మధు గమనించాడు.

'ఏమిటిరా అలా వున్నావు' రాజా ప్రశ్నిస్తే ఏంలేదని జవాబు చెప్పాడు మధు. అతని మనస్సంతా అదోమాదిరిగా చికాకు అయిపోయింది.

కేఫ్టీరియాలో కాఫీ తాగుతున్న

# ఇది సమయం కాదు

ప్పుడు, మధుకు ఆ కాలేజీలో ఇంటర్ చదువుతున్నప్పుడు సంఘటనలు ఒకటి రెండు శిలగా హృదయంలో కదిలాయి.

మాలతి క్లాసుమేట. లాబొరేటరీలో ఆ రోజు ఆమెతో మాట్లాడాడు. ఆవేళ సీనియర్సుకు సెండాఫ్ పార్టీ అయిపోయిం తర్వాత, కిళ్ళీ నమిలి ఎరుపెక్కిన పెదాలతో నిలబడ్డ ఆమె, ఫేస్‌గారికి కొట్టుకుపోతుందేమో నన్నంత సన్నగా లతలాగా వూగిపోతూ వున్నామె మధు మనఃఫలకం నుంచి తొలగిపోలేదు.

హైస్కూలులో అతిసామాన్య విద్యార్థి మధు కాలేజీలో బ్రిలియంట్ స్టూడెంట్ కావటానికి కారణం మాలతి. ఆమెకంటే ఎక్కువ మార్కులు రావాలనే అతని పట్టుదల.

అతనికి ఆమె కనిపించటం ఆ రెండేళ్ళు ఎంతో ఉత్సాహకారణం. ఆమె ఆ సంవత్సరాలలో కాలేజీలో చదవకపోతే, తను ఎప్పటిలాగా మామూలు విద్యార్థిలాగానే, వుండిపోయే వాడినని అనుకొంటాడు.

ఆమె తప్పిపోవటంతో, ఆమె మీద కసితో, ఎం. ఎస్సి. మంచి రికార్డుతో పాసయ్యాననుకొంటాడు. మధు ఎప్పుడు ఏం చదువుకొంటున్నా, మాలతి వెలుగులాగా, నీడలాగా అతని గదిలో సంచరించినట్లుగా అయ్యేది. ఆమె కంటే అధికుణ్ణని, ఆమె అనుకోవాలి అనే అనుకొనేవాడు. అందుకు తన సామర్థ్యం విద్యా విషయంగానే వుంటుందని తన నమ్మకం. ఆ భావం మాత్రమే కాదు, ఆమె మీద కోపం రావటానికి కూడా ఒక్కటే కారణం.

ఇంటర్ పూర్తి అయిన సెలవుల్లో ఆమెకు ఎన్నో ఉత్తరాలు వ్రాశాడు. ఒక్కదానికి ఆమె జవాబు వ్రాయలేదు. ఎంతో బాధపడేవాడు. చివరికి ఆమె ఉత్తరం వ్రాసింది.

'బుద్ధి వుంటే ఉత్తరాలు వ్రాయవద్దు!' మధు విపరీతంగా బాధపడిపోయాడు. బుద్ధి వుందని నిరూపించుకున్నాడు.

అంతే ఆమె పలకరించ వద్దు అనలేదు కాబట్టి చలాసార్లు పనిగట్టుకొని ఆమెను పలకరించ బోయాడు.

రెండుసార్లు పలకలేదు. మూడోసారి, మాత్రం కఠినంగా చెప్పింది.

'బుద్ధి వుంటే నన్ను పలకరించవద్దు!'

ఆమెను పలకరించలేదు సరే సరి ఎప్పుడూ! ఆమెను చూడ దే ఉండలేక పోయేవాడు. వీలుకలిగినప్పుడు ఎక్కడో ఒకచో ఆమెను చూస్తూ నిలబడి పోయేవాడు.

అదీ ఆమెకు చిరాకు కలిగించింది. ఒకరోజు పిలిచి చెప్పింది.


'బుద్ధి వుంటే నన్ను చూడకు. నాకు కనబడకు'

ఏడ్చి ఏడ్చి గుండె నీరుగారి, అతనిలో ప్రతీకారం వంటిది తల ఎత్తింది. అదే కసి! అదే కోపం! అయితే అతనిలో మార్పువల్ల ఆమెకు ఏ కష్టం కలగలేదు. అతనికి లాభం కలిగింది.

ప్రేమించటం అంత తెలివితక్కువ జీవితంలో ఏమీ వుండదనిపించింది.

ఆరేళ్ళక్రితం, కాలేజీ లెక్చరరు ఉద్యోగం మానేసి, కలకత్తాలో సీనియర్ సైంటిఫిక్ ఆఫీసరుగాచేరిన కొద్దిరోజులకు, పెళ్ళి సంబంధం ఖాయంచేసి, అమ్మ రమ్మని వ్రాసినప్పుడు — పిల్లను చూడటానికి బయలుదేరేముందు, ఎవరో వ్రాసిన ఉత్తరం వచ్చింది.

ఆ లేఖలో మాలతి నీతో మాట్లాడ దలుచుకొంటుందనీ, ఎప్పుడు వీలయితే



దగ్గు నివారిణి: తిరగబెట్టకుండా దగ్గును యిప్పుడే నివారించండి. ఖరీదు రు.157-15 ట్రయల్ రు 12-13 పై.
చెవుడు: పూర్తి కోర్సుద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147-15. ట్రయల్ రు. 17-97 పై.
వంటిలోని పొర. పక్యమైనా, కాకపోయినా. ఆపరేషన్ లేకుండా రు. 87-97 పైసలకు తప్పక నయం చేయబడును.
జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
DR. SHERMAN, F. C. S.
181, .. N .Guha Road, Calcutta-28

ఎలెక్ట్రిక్ & రేడియో గైడ్
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్ మెకానిజం, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్ వైజరు, వైరింగ్ వగైరాల పూర్తి కోర్సు నేర్చుకొనండి రు. 50 లకు ట్రాన్సిస్టరు తయారుచేయుట కూడా నేర్చుకొనండి. మరియు ఎలెక్ట్రికల్ వర్క్ షాప్ ప్రారంభించండి. (800 బొమ్మలు) రు 12-50 వి.పి. పోస్టేజి రు 2.
Mahalaxmi Book Depot,
G. B Road, (A.E) Delhi-6.

టెరిలిన్ వస్త్రములు

టెరిలిన్ పాంటు మరియు షర్టు వస్త్రములు (1.25 & 2.25 మీ.) రెండున్ను కలియరెన్సు ధర రు. 28.50 లకే అమ్మబడును. V.P.P. ఛార్జీలు రు.2.50 అదనం
ARVIND AGENCIES (APW-40).
P. O. Box 1408, Delhi-6.

SPECIAL TREATMENT
Licenced under M. & T. P.
Act — Rule (83)
శీఘ్రస్ఖలనము:- ధాతుపుష్టం అవి మంచి బలం పుష్టి కల్గించి, శీఘ్ర స్ఖలనం పోవుటకు పాలతో సేవించే TONIC PILLS.
1 సీసా రూ. 22/- పైకం పంపాలి.
డా. రత్నం సన్స్, (Estd 1904)
అజంపురా రైల్వే వంతెన వద్ద,
New Malakpet,
హైదరాబాద్ — 36 ఆం. ప్ర.

# ఇది సహాయం కాదు

దొరుకుతూవుంది శేఖ వ్రాయమని వుంది.

మాలతి ఎవరిచేత్తో అలా వ్రాయించటం మధుకు నచ్చలేదు. ఆమె వ్రాస్తే ఎంత బాగుండేది అనుకొన్నాడు.

శ్రీమవరం పోయి, ఆమెను చూచి, గుంటూరు వచ్చి, మాలతిని చూడబోతే, నాకోసం ఎవరయినా వస్తే మావూరు రమ్మని చెప్పండి అని వార్డనుతో చెప్పి వెళ్ళిపోయింది. మధు తల్లితో శ్రీమవరం సంబంధం ఖాయం చేసుకొన్నామని వ్రాయమనిచెప్పి, కలకత్తా వెళ్ళిపోయాడు. అప్పుడామె కాలేజీలో లెక్చరరుగా చేరింది. హాస్టల్లో వుంటూవుంది.

వెంటనే కలకత్తా ఉత్తరం వ్రాసింది మాలతి. 'మీతో చాలా సంగతులు మాట్లాడాలి వెంటనే రండి' అని. అప్పటికి పెళ్ళి కార్డులు అచ్చయి ఎవరెవరికో పంపే తొందరవుండి మధు వెళ్ళలేదు.

నాకీ జీవితం నువ్వు పెట్టిన భిక్ష. ఈ భిక్షను నువ్వు ఆశిస్తావని నేను అనుకోను. నాలో ప్రేమించే శక్తిని పెంచి పెద్దచేసి త్రుంచివేశావు నువ్వు. ఇక నేను ఏ స్త్రీని ప్రేమించలేకపోయాను. మా అమ్మకోసం పెళ్ళి చేసుకొంటున్నాను. అని వ్రాసి, పెళ్ళి కార్డు పంపబోతూ ఉత్తరం చించిపారేసి, కార్డు మాత్రమే పంపాడు మధు.

'ఏమిటిరా దీర్ఘాలోచనలో పడ్డావ్. కాఫీ చల్లారిపోతూవుంది. కానీ,' రాజా హెచ్చరించాడు.

గతం గుండెల్లో కలుక వేస్తుంటే మాలతిని తలుచుకొంటూ కాఫీ పూర్తి చేశాడు.

'పాపం మాలతి జీవితం అన్యాయంగా వుందిరా.'

'దిగులయింది. 'ఏం' అనకుండా వుండలేకపోయాడు.

'ఆమె మంచిదే పాపం. అతనికి అనుమానం. కొట్టటం దాకా పోతుంది వ్యవహారం'

మధు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఏమీ అనకుండా లేచాడు. రాజా బిల్లు చెల్లించి వచ్చాడు.

'ఒకరోజు కాలేజీకి ముఖంమీద వాతలతో వచ్చింది. ఆ రోజు గట్టి దెబ్బలు కొట్టాడట'

మధు వినలేకపోతున్నాడు.

'తనూ ఏదో రెవ్యూ ఉద్యోగంచేలక చేస్తున్నాడుగానీ, ప్రతినెలా ఒకటో తారీఖున వచ్చి ఆమె జీతం అంతా తీసుకుపోతుంటాడట. పిల్లల కెప్పుడూ రోగాలు. ఒకసారి నన్నుకూడా అప్పు అడిగింది.

మధు వినలేకపోయాడు.

'ఛ. ఏడుపు సంగతులు మాని ఏమయినా సంతోషంగావుండే సంగతులు చెప్పరా' అంటున్నప్పుడు మధుగొంతు జీరబోవటం రాజా గమనించాడు.

మధు రాజా కాలేజీలో ఒకే సంవత్సరం ఉద్యోగంలో చేరారు. రెండేళ్ళు కలిసి పనిచేయటంతో ఏర్పడిన స్నేహం చాలా గాఢంగా పెరిగింది. అయితే అవమానంగా వుండే ఆ సంగతి రాజాతో ఎప్పుడూ చెప్పలేదు మధు.

ఆరోజంతా అన్యమనస్కంగా వున్నాడు మనస్సు వికలమయిపోయింది.

సాయంకాలం అమ్మతోవచ్చి బట్టల షాపులో చీరెలు చూస్తుంటే ప్రక్కనున్న వ్యక్తి పలకరించాడు.

'బాగున్నారా?'

'ఆఁ!'

'కలకత్తా జీవితం ఎలావుంది?'

'బాగుంది!'

'ప్రమోషన్ వచ్చిందా?'

'వచ్చింది!'

'నన్ను గుర్తుపట్టినట్లు లేదు!'

'అవును, నిజం చెప్పాలంటే, గుర్తు రావటం లేదు. అదే ఆలోచిస్తున్నాను.'

'తిరుపతిలో మీకజిన్ మాధవమూర్తిగారు పరిచయం చేశారు. రఘురాం ని.'

అప్పుడు గుర్తుకు వచ్చింది. రాం చాలా మారిపోయాడు. అతనిప్పుడు గుంటూరులో తాసీల్దారు.

అక్కణ్ణుంచి ఏవేవో మాటలు తెగాయి లేదు. రాం మంచి మాటకారి. పేక బాగా ఆడతాడు. తిరుపతిలోవున్నాళ్ళ

రోజుల్లో బాగా కలిసిపోయాడు. పదేళ్ల నాటి సంగతి. బాగా పళ్ళువచ్చింది రాంకి. 'ఎప్పుడొచ్చారు!'

'మూడురోజు లయింది.'

అమ్మ చీరెలు తీసుకొని, డబ్బుచెల్లించింది.

'వస్తాం మరి' అంటే 'ఇంటికి ఒక సారి రాకూడదూ' అన్నాడు రాం.

'అలాగే'

'ఎప్పుడొస్తారు. రేపురండి' అంటూ అడ్రసు చెప్పాడు.

'మాధవమూర్తి గారు తిరుపతిలోనే వున్నారుకదూ!'

'అవును'

మధు అమ్మతో ఇంటికి వెళ్ళిపోయాడు. తోవపొడుగునా జానకి ఆలోచనలే;

మాధవమూర్తి డిప్యూటీ కలెక్టరుగా రిటైర్ అయ్యారు. రాం డిప్యూటీ తహసీల్దారు. ఒకప్పటి మైత్రి ఇప్పుడు డిపార్టుమెంటల్‌గా వాళ్ళిద్దరికీ స్నేహం! మూర్తి వి. ఏ టు కలెక్టరుగా గుంటూరు రాబోతున్నాడని రాంకు తెలుసు.

జానకి బాగా పాడుతుంది. కల్చరల్ ప్రోగ్రామ్‌లో తన పాట ముగించి వచ్చిన జానకిని, అభినందించాడు, డ్రమెటిక్ అసోసియేషన్ ప్రసిడెంట్‌గా మధు.

ఆ రోజు ఆమె అవ్యాయంగా ఆనందంతో ఆల్లాడిపోయింది.

మరునటిరోజు కాలేజీలో మధును పిలిచి 'మీ కొక సంతోషకరమయిన సంగతి చెప్తా' అంది.

'ఏమిటి?'

'రాత్రి నాకో కలవచ్చింది. నా మెడలో ఒక గండ వున్నట్టు. దానికో లాకెట్ వుంది. అది విప్పి చూస్తే అందులో మీ ఫోటో వుంది.

ఈ పిల్లకెంత ధైర్యం అనుకొని చుట్టూ ఎవరైనా ఉన్నారేమో విన్నారేమోనని చూశాడు మధు. ఎవరూలేరు. ఏమీ మాట్లాడకుండా ప్లాట్‌ఫారంలోకి వెళ్ళిపోయాడు.

అప్పుడామె ధర్డ్ బి. ఏ. లో వుంది. ఆ సంవత్సరమే మధు ఉద్యోగంలో చేరాడు.

ఒక రోజు 'మా యింట్లో పార్టీవుంది. నా పుట్టినరోజు రండి, సార్' అంది.

'రాం!' అని చెప్పకుండా వెళ్ళిపోయాడు.

రెండోరోజు ఎదురయి 'ఏం మీకింత పొగరు. రమ్మంటే రాలేదు' మండిపడింది.

నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు.

ఆరెండేళ్లలో ఆమె చూపిన చొరవ, ఆశించిన ఫలం, జరిగిన అల్లరి తలుచుకుంటే బాధ తప్ప మరేమీ మిగలదు.

ఫైనల్ పరీక్షలు వ్రాసి, ఒకరోజు ఇంటికి వచ్చింది. అమ్మతో అంతకు ముందు ఏంమాట్లాడిందో తెలియదు. మధు వెళ్ళేసరికి అతని రూంలో పేపర్లు సరిదిద్దుతూ కుర్చుని వుంది.

అతన్ని చూచి లేవలేదు. కూర్చోమంది. బాధగా కళ్ళలోకి చూచింది. ఏమేమో చెప్పింది. అంతా ప్రేమ గొడవ.

జానకి మాటలు అమ్మ వింటుందేమో ఏమైనా అనుకొంటుందేమోనని భయపడుతున్నాడు.

ఆమె చెప్పిచెప్పి విసిగిపోయి ఏడ్చింది. ఏడుస్తూ లేచింది.

'మీ రింత హృదయంలేని మనుష్యులనుకోలేదు. మీకు గుండెలేదు. అక్కడ రాతిబండ వుండలేదు. యముడికీ మీకు తేడాలేదు. నేను చస్తాను. మీ కెందుకు ఎవతెనో తాటకిని పెళ్ళాడండి. పెళ్ళాడి మీరేం సుఖపడతారో చూస్తాముగా. నా శాపం మిమ్మల్ని వెంటనంటి వస్తుంది. ఈలోగా నేను చచ్చి, దెయ్యాన్నయి మిమ్మల్ని బాధించి బాధించి వదిలిపెడతాను. నన్ను తృణీకరించి, కనీసం జాలిఅయినా లేకుండా మూర్ఖంగా ప్రవర్తించే మీ పాడుమనస్సు ఏనాడో నాశనమయి పోతుంది. నాశనమయి పోండి. చావండి. మీ చావు దెయ్యాన్నయి అయినా చూస్తాను.'

అంతదాకా ఏమీ మాట్లాడని మధుని కోపంగా చూచి, 'థూ!' అని కిటికీలోంచి ఉమ్మివేసింది.

మధు చలించలేదు. ఆమె ముఖాన ఉమ్మివేసినా కదిలే పరిస్థితిలో లేడు. ఆమె ఎగాదిగా చూచి 'ఛీ! మీరు మగాళ్ళు కాదు. మీకు రోషమేలేదు. మీలాంటి వాణ్ణి చేసుకొని ఏ ఆడదీ సుఖపడలేదు' అంటూ చాచి చెంపమీద కొట్టింది.

అది అతని వూహకు అందని విషయం ఆమె కొడుతుందని అనుకోలేదు. అప్రతిభుడై ముఖంలోకి చూస్తూంటే

'నన్ను కొట్టరేం నిలువునా చీల్చి పారేయరేం! మీకు సిగ్గులేదూ! అవమానం లేదు. మీరు మనుష్యులేనా? నన్ను చంపండి. చంపి పారేయండి. అలా గుడ్లప్పగించి చూస్తారేం. నన్ను చంపలేరూ?'

కుర్చీమీద పడి ఏడుస్తూవుంది. ఏం చేయాలో అర్థం కాలేదు.

ఏప్రెల్‌నెల ఎండలు మండిపోతున్నాయి, కిటికీ వెలుపల.


అర్థంకాని భయం ఆవరించింది. లేచి ఎటయినా పారిపోదామనుకొన్నాడు. కళ్ల వెంట నీళ్ళు తిరుగుతున్నాయి.


'అమ్మా!' పిలిచాడు మధు. ముఖం



కులాసా!









# ఇది సమయం కాదు

తుడుచుకొంటూ.

జానకి లేచింది. ముఖం తుడుచుకొంది. అమ్మ వచ్చేసరికి నవ్వుతూ వుంది. ఎంత మామూలుగా నవ్వుతూ వుందో!

'అత్తమ్మా! నువ్వు మగపిల్లవాణ్ణి కాదు కంది. ఆడపిల్లని, ఆడపిల్లకంటే హీనమయిన ఆడపిల్లని.'

బయటికి నడిచింది ఎంతో మామూలుగా వరండ దిగింది. రిక్షా పిలుచుకొని వెళ్ళిపోయింది. ఆమె పోయినవైపు చూస్తూ వుండిపోయాడు మధు.

అమ్మ ముఖంలోకి చూస్తే ఆవురుమని ఏడటం తప్ప ఏమీ చెప్పలేదు. ఆమె ఏమీ అడగలేదు.

రిక్షా బిన్నావరుమించి పోతూ వుంది.

'ఏంరా అలా వున్నావు' అమ్మ అడిగింది.

'ఏం లేదమ్మా. కలకత్తనుంచి ఇక్కడికి వచ్చిన వాతూ ఒడ్డునపడ్డ చేపకూ ఎంతో పోలిక వుందమ్మా.'

కళ్ళు తుడుచుకొన్నాడు.

'జానకి సంసారం బాగుందిరా'

మధు మాట్లాడలేదు.

'రఘురాం ఆమెనెంతో ప్రేమగా చూచుకొంటాడుట. ఆర్నెల్లక్రితం ఒక మగపిల్లవాణ్ణి కంది. వాడు పుట్టినప్పుడే పన్నెండు పౌనుల బరువు. ఇనుప గుండు ఉన్నట్లు ఉన్నాడు. దొండపండు అంటే నమ్ము. వాళ్ళ దాంపత్యం చూడ ముచ్చటగా వుందిరా.

అయినా ఏమీ పలకలేదు, మధు.

'మొన్నవచ్చి నన్ను ఇంటికి తీసుకుపోయి పిల్లవాణ్ణి చూపించింది. ఏమేమో అడిగింది. సంభాషణ అంతా తన కుటుంబం, పిల్లవాడు ఇంకే! చూ డా ల ని పిం చే సంసారం'

'అదృష్టవంతురాలు!'

రిక్షా యింటిదగ్గర ఆగింది. అమ్మా కొడుకు లోపలకి వెళ్ళారు.

ఉదయం చూచిన తన గది, సాయంకాలం ఎంతో కొత్తగా కనిపించింది.

పదే పదే ఆమె, పిల్లలూ గుర్తుకు వస్తున్నారు. ఎప్పుడు వెళ్ళిపోవటం అవిపిస్తూ వుంది. ఆ గదిలో వుండలేక పోయాడు.

తొమ్మిదింటికే పడుకొన్నాడు. ఎంతకీ నిద్ర రాపటంలేదు. మాలతి, జానకి, ఆమె మరచిపోదామన్నా గుర్తుకు వస్తున్నారు.

వెళ్ళిపోవలసిందే అనుకొన్నాడు. ఆమె వచ్చేయండి అన్నట్లుగా వుంది. పిల్లలు ఎలా వున్నారో అని చింతన కలిగింది. నిద్ర రాక మంచంమీద కూర్చున్నాడు.

ఎటూ పాలుపోవడంలేదు. తలంతా నొప్పిగావుంది. రెండో ఆటకు వెళ్ళాడు. సినిమా చూడ బుద్ధికావడంలేదు. మనస్సంతా కలకత్తవైపు మొగ్గింది. సినిమా మధ్యలో లేచి యింటికి వెళ్ళిపోయి ముసుగుతన్నాడు. తెల్లవారుజాముకు నిద్ర పట్టింది.

ఉదయం జీపులో వచ్చాడు రాం. బ్రేక్‌ఫాస్ట్ మా యింటిలోనే చేయాలి రమ్మని కూర్చున్నాడు.

మధుకు తప్పలేదు.

జీపు యింటిముందాగేసరికి వరండాలో నిలబడి రోడ్డుమీదకు చూస్తున్న జానకి లోపలికి పోయింది.

హాలులోకి ప్లేటుతో వచ్చిన జానకిని పరిచయం చేశాడు.

ఆమె చాలా లావు అయింది. అయితే ఆమెకే ప్రత్యేకమయిన కళ మాత్రం ముఖంలోంచి చెరిగిపోలేదు.

ఆమె మధును నిలువెల్ల చూచి లోపలికి పోయింది.

ఆమె కాఫీ తీసుకువచ్చినపుడు రాం అడిగాడు.

'నీకు మధుమూర్తిగారు తెలియదా?'

ఆమె అతని ముఖంలోకి యధాలాపంగా చూచింది. కాఫీకప్పులు టేబిల్ మీద పెట్టింది.

'నువ్వు చదువుకొనేటప్పుడు మీ కాలేజీలో పనిచేశారు. స్మైన్సు నీకు లేకపోయినా తెలిసివుండవచ్చు. మాధవమూర్తిగారి కజిన్ బ్రదర్. అంతకంటే వీళ్ళిద్దరూ మంచి స్నేహితులు.'

ఆమె ఏమీ పలకలేదు.

ఏమంటుందో విందామని ఆసక్తిగా వుంది.

'ఇప్పుడు కలకత్తాలో పని చేస్తున్నారు. మంచి ఉద్యోగం.'

'నాకు తెలియదు. వీరిని ఇప్పుడే చూడటం.'

కాఫీ ప్లేట్లు తీసుకొని లోపలికి వెళ్ళిపోయింది.

మీకూ ఆమె తెలియదా అన్నట్లు చూశాడు రాం.

'కాలేజీలో చూచినట్లు నాకు గుర్తు లేదు అన్నాడు మధు'

ఆ తర్వాత ఏం మాట్లాడలో తెలియలేదు. గుండెలో ఏదో బాధగా వుంది.

మధు వెళ్ళిపోతున్నప్పుడు రాం చెప్పాడు.

'మీరెప్పుడయినా మాధవమూర్తిగారికి ఉత్తరం వ్రాస్తే మా యిల్లు పావనం చేసినట్లు తెలియజేయండి. వారి నింత త్వరగా ఇక్కడ చూడగలనా అని ఆశగా వుంది.

రాం మీద ఏవేవో కరప్షన్ ఛార్జ్‌స్ వున్నాయని తర్వాత తెలిసింది.

జానకిమాత్రం మరుపురాని వ్యక్తిగా దృష్టిలో నిలిచిపోయింది.

మధ్యాహ్నం రాజా దగ్గరకు పోయాడు మధు. ఆదివారం కావటంతో ఇంటిదగ్గరే వున్నాడు. అయిదేళ్ళు అయినా రాజాకింకా పిల్లలు కలగలేదు.

వాళ్ళ దాంపత్యం చాలా అన్యోన్యంగా కనిపించింది.

'నిన్న సాయంకాలం మాలతి నీ గురించి చాలా సంగతులు అడిగిందిరా.'

సిగరెట్టు కాలుస్తూ చెప్పాడు రాజా.

మధు హృదయంలో ఏదో సంచలనం అయలుదేరి ఆగిపోయింది.

'నిన్న సాయంకాలం యింటికి తీసుకు రమ్మంది.'

రాజా ముఖంలోకి పిచ్చిగా చూసి, తల దించుకొన్నాడు.

'తప్పకుండా తీసుకురమ్మంది.'

మధు మాట్లాడలేదు.

'ఆమె నీకెలా తెలుసు'

వెంటనే చెప్పాడు.

'ఇంటర్‌లో నా క్లాసుమేటు'

అతను మళ్ళీ ఏమీ అడగలేదు.

'నువ్వు వూరెప్పుడు వెడుతున్నావ్'

'ఇంకా నిశ్చయించుకోలేదు.'

బాదంఖీర్ తీసుకొంటున్నప్పుడు అడిగాడు.

'నీలో పూర్వపు ఉత్సాహం లేదు. ఏమిటిరా అలా వున్నావు'

గ్లాసు టేబిల్ మీద పెడుతూ 'మామూలుగానే వున్నాను కదరా!'

'లేదు. నీలో ఏదో విచారం వుంది'

ఏమని చెప్పుకోటం. మాట్లాడకుండా వూరుకొంటే బాగా వుండదు.

'పిల్లలు గుర్తుకు వస్తున్నారు!'

'అయితే విచారం దేనికి?'

మధు ఏమీ చెప్పలేదు. నిశ్శబ్దంగా నడచి పోతున్నారు.

రోడ్డు మలుపు తిరిగిన తర్వాత 'ఇక్కడే మాలతివాళ్ళ ఇల్లు! వెళదాంరా!'

నడుస్తున్నాడు రాజా.

'నేను రాను'

ఆగిపోయాడు మధు.

'ఎలా అయినా తప్పకుండా తీసుకు రమ్మందిరా.'

'రాను! రాను! రాను! [illegible] రాజా నన్ను బాధ పెట్టవద్దు.'

రాజా ముఖంలో ఆశ్చర్యం తప్ప మరేమీ లేదు.

చివరికి తెప్పరిల్లుకొని చెప్పాడు.

'నువ్వు రాకపోతే తనయినా నువ్వుండగా మీ యింటికి వస్తుందట. ఆ మాట చెప్పనా?'

'వద్దు! వద్దురా రాజా! ఆమెను నేను చూడలేను. మాట్లాడలేను. హృదయంలో వున్న ఆనందాన్ని చెరిపివేసుకోలేను.'

'అదేమిటిరా!'

'నేను రాను. ఆమె రావద్దు. అప్పుడే అభిమానం మిగిలి వుంటుంది.'

రాజాకు ఏమీ అర్థం కాలేదు.

మధు యింటికి వెళ్ళి అమ్మతో చెప్పాడు.

'ఇవాళ రాత్రి బండికి వెళ్ళిపోతున్నానమ్మా!

'అదేమిటిరా!'

'పిల్లలు గుర్తుకు వస్తున్నారు. ఇక ఈ వూళ్ళో వుండలేను.'

'పది రోజులు అయినా వుంటానన్నవాడివి అయిదు రోజులు అయినా కాకముందే..'

మధు జవాబు చెప్పలేదు.

రాత్రి రైలులో వెడుతుంటే, రైలు వూరు దాటి వచ్చేస్తుంటే కళ్ళల్లో తిరుగుతున్న నీళ్ళు జల జలా రాలిపోయాయి.

కన్నతల్లి వంటి గుంటూరు [illegible] వెనుకబడి మారిపోతుంటే ఆ మార్పు చూడలేక పెంపుడు తల్లి దగ్గరకు వెళిపోతున్నట్లు బాధపడి, కళ్ళ వెంట నీరు ప్రవహిస్తుంటే భార్యా పిల్లలు గుర్తుకు వచ్చి కళ్ళు తుడుచుకొన్నాడు మధు. ●

---

గొప్ప తగ్గింపు ధరలన్జెప్పి ఫోటోలు
ఇలా తీస్తే ఎలానయ్యా??

